# "కన్నె పాటలు"

శ్రీ రాయప్రోలు సుబ్బారావు గారు "కన్నె పాటలు" అని ఒక అద్భుత మయిన గేయ రచన చేసారు. అందులోని పాటలు ఒకటొకటిగా మీ ముందుకు తీసుకుని రావాలి అని ఈ చిరు ప్రయత్నం.

ఎక్కడయినా తప్పులు ఉంటే సరిదిద్దమని కోరుతూ, ఈ పాటలు ఇక్కడ ప్రచురించటానికి అభ్యంతరాలు ఉన్నచో తప్పక తెలియచెయ్యమని విన్నపము. ఇలా ప్రచురించటం వల్ల కలిగిన అసౌకర్యానికి క్షమాపణలతో ఈ ప్రతి ఇక్కడి నుంచి తొలగించబడుతుంది అని విన్నవించుకుంటున్నాను.

వీటి కాపీ రైటు సంగతి నాకు తెలియదు, కానీ మన తెలుగు వారందరికీ అద్భుత మయిన రచనా సౌందర్యం ఉట్టిపడుతూన్న ఈ అచ్చ తెనుగు పాటలు చేరువ అవ్వాలి అనే ఉద్దేశ్యంతో మొదలుపెట్టిన ఈ చిరు ప్రయత్నానికి మీ వంటి సహృదయుల నుంచి సహకారం ఉంటుంది అని ఆశిస్తూ

భవదీయుడు

వంశీ

# చుక్క

చుక్కా - చుక్కా - ఓహో ! చుక్కా !
సొగసుల మొక్కా - మెఱుగుల ముక్కా !

ఎక్కేను పయికంచు - పెక్కిరిస్తున్నావా !

చుక్కా - చుక్కా - ఓహో ! చుక్కా !

సిలువులా దూలాలు - తలుపులా వాకిండ్లు
కలిసి కలియని బయల - కులుకుతూ ఊగేవు

గాలి వానా వస్తే - రాలి పోతావుతే

చుక్కా - చుక్కా - ఓహో ! చుక్కా !

Keywords: SrI rAyaprOlu subbarAo gAri rachanalu, rAyaprOlu subba rAo, telugulO kanne pATalu, telugu lO pATalu, cukka, gAlI vAna, dUlAlu, talupulu, vAkinDlu, vAkiLLu, sogasula mokkA